ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 185
సోమవారం 13 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## ముంబై వెళ్లి పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

**భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**ముంబయి ఆసుపత్రిలో పవన్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 12)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ముంబై వెళ్లి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్, ప్రస్తుతం ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కొద్దిసేపటి ▶ 2లో

## ఇరాన్ లో కీలక పరిణామం... మొజ్తబా ఖమేనీ ప్రజల ముందుకు వచ్చేందుకు ముహూర్తం ఖరారు

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 12)**
ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఎట్టకేలకు ప్రజల ముందుకు రానున్నారు. తన తండ్రి, దివంగత సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్మారకార్థం జులై 23న టెహ్రాన్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొజ్తబా బహిరంగంగా కనిపించనుండటం ఇదే తొలిసారి కావడంతో ఈ పరిణామంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి నెలకొంది. టెహ్రాన్‌లో సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల మధ్య జరిగే ▶మిగతా 2లో




## ఒట్టి మాటలతో విశ్వసనీయత అసాధ్యం



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 12)**
వ్యక్తులు, సంస్థల మధ్య తలెత్తే అన్ని వివాదాలను న్యాయస్థానాలే పరిష్కరించలేవని, అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలనూ సమర్థంగా వినియోగించుకోవాల్సి ఉంటుందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. మధ్యవర్తిత్వం, సయోధ్య తదితర విధానాల ప్రాధాన్యాన్ని గుర్తించినప్పటికీ కార్యాచరణలో జాప్యం జరుగుతోందన్నారు. భారత వివాద పరిష్కార మండలికి సంబంధించిన బిల్లు వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనైనా చట్టసభల ముందుకు వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. బిల్లు ముసాయిదాను 2024లోనే రూపొందించినప్పటికీ చట్టసభల ముందుకు ఇంకా వెళ్లలేదని తెలిపారు. భారతీయ మధ్యవర్తిత్వ, వివాద పరిష్కార సంస్థ సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కేవలం చట్టాలు చేయడంతోనే సరిపోదని, మాటలకు, చేతలకు మధ్య అంతరాన్ని తొలగిస్తేనే అంతర్జాతీయ సమాజంవిశ్వసనీయతను పొందగలమని స్పష్టం చేశారు.

# పెద్ద కుటుంబమే శ్రీరామ రక్ష

**●జనాభా లేకపోతే అభివృద్ధి లక్ష్యాలు సాధించలేం ● చిన్న కుటుంబాలు చాలన్న ఆలోచన ప్రమాదకరం ● 'ప్రపంచ జనాభా దినోత్సవం'లో సీఎం చంద్రబాబు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 12)**
జనాభా నిర్వహణ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, గద్దె రామ్మోహన్, లక్ష్మీశ, చక్రధర్‌బాబు, కునాల్‌కేసరి, సాయిసుజాత, యు.వి.సోమయాజులు, పి.శివకుమార్, ఇరుదయరాజన్, కల్పన ఆప్టే, దివ్యబాలన్, సురేష్‌కుమార్, తేజస్విని 'పిల్లలే సంపద. వారుంటేనే సందడి. పెద్ద కుటుంబమే శ్రీరామ రక్ష. అలాంటి కుటుంబ వ్యవస్థ మన దేశానికే సొంతమైన అద్భుత వరం. ఈ వారసత్వాన్ని మనం అందిపుచ్చుకుని ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ అనేది ఒక రియాలిటీ అని అందరూ గుర్తించాలని కోరారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో శనివారం నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 'జనాభా దినోత్సవం రోజే రాష్ట్రంలో పిల్లలే సంపద కార్యక్రమానికి నాంది పలుకుతున్నాం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ కోసం, నేను స్వర్ణాంధ్ర సాధనకు పనిచేస్తున్నాం. జనాభా లేకపోతే నిర్దేశించుకున్న అభివృద్ధి లక్ష్యాలు సాధించలేం. మైక్రో ఫ్యామిలీల గురించి యువత ఆలోచించడం ప్రమాదకరం. ప్రపంచంలోని 40 దేశాలతోపాటు మనదేశంలో దక్షిణాదిలోనూ జనాభా తగ్గిపోతోంది. విస్తీర్ణంలో దేశంలో ఏపీ ఏడో స్థానంలో ఉన్నా జనసాంద్రతలో తక్కువ స్థాయిలో ఉన్నాం. అంగన్‌వాడీలు, పాఠశాలల్లోనూ చిన్నారుల సంఖ్య తగ్గుతోంది. రాష్ట్రంలో వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. కడపలో పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంటే.. విశాఖలో ఫెర్టిలిటీ రేటు తక్కువగా ఉంది. జనాభా నిర్వహణకు ఐదు పిల్లర్లతో కార్యక్రమాలు చేపడతాం.

### నా కంటే.. నా భార్య ఆదాయమే ఎక్కువ

మహిళల్లో అక్షరాస్యత పెరిగితేనే జనాభా నియంత్రణ సాధ్యమని అప్పట్లో ఆలోచించాం. ఇప్పుడు మహిళలు పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. మా ఇంట్లో నాది, లోకేశ్ సంపాదన కంటే నా భార్య, కోడలు ఆదాయమే ఎక్కువ. మహిళలకు పనిచేసే చోట్ల చైల్డ్ కేర్ కేంద్రాలు ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో వరకట్నం ఉండేది.. ఇప్పుడు ఎదురు కట్నం అనే పరిస్థితి వచ్చింది. ▶మిగతా 2లో

## రాష్ట్రంలో కుల, మత చిచ్చుకు వైసీపీ కుట్ర: ఎమ్మెల్యే వంశీకృష్ణ

**రాజకీయ లబ్ధి కోసం వైసీపీ కుల, మత ఘర్షణలు సృష్టిస్తోందని ఆరోపణ**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 12)**
ఆంధ్రప్రదేశ్‌లో కుల, మతాల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ధ్వజమెత్తారు. సమాజంలోని వివిధ వర్గాల మధ్య విభజన తీసుకురావడమే లక్ష్యంగా వైసీపీ అడుగులు వేస్తోందని ఆయన విమర్శించారు.విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల విజయవాడలో చోటుచేసుకున్న ఓ ఘటన వెనుక ప్రతిపక్ష పార్టీ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ప్రజా సంక్షేమంతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఇదే క్రమంలో వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. సనాతన ధర్మంపై నటుడు ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయనపై తెలుగు చలనచిత్ర పరిశ్రమ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ సంప్రదాయాలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కుట్రలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.విశాఖపట్నంలోని కాలుష్య సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వంశీకృష్ణ వివరించారు. ఇటువంటి విభజన రాజకీయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన సమయంలో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిరుమల మెట్ల మార్గంలో భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టండి

**తిరుమల మెట్ల మార్గంలో చిరుత సంచారంపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష**

**భక్తుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం**

**చిరుత సంచరించే ప్రాంతాల్లో హనుమాన్ బృందాల మోహరింపు**

**భక్తులు గుంపులుగా వెళ్లేలా చూడాలని, పొదలు తొలగించాలని సూచన**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 12)**
తిరుమల అలిపిరి నడక మార్గంలో చిరుత సంచరిస్తున్న నేపథ్యంలో, భక్తుల భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. యాత్రికుల ప్రశాంతతకు ఎలాంటి భంగం వాటిల్లకుండా తక్షణమే పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.అలిపిరి కాలినడక మార్గంలోని దొరసాని మండపం వద్ద చిరుత సంచరించిన విషయాన్ని అధికారులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, భక్తుల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అటవీ శాఖ, టీటీడీ అటవీ విభాగం, విజిలెన్స్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చిరుత సంచారం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన 'హనుమాన్' బృందాలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అధికారులకు పలు కీలక సూచనలు ▶ 2లో

## సాహిత్యాన్ని పిల్లల దరి చేర్చాలి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 12)**
మొల్ల నుంచి ఆరంభించి యద్దనపూడి సులోచనారాణి, తెన్నేటి హేమలతాదేవి, ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ వంటి ఎందరో రచయిత్రులు సమాజాన్ని ప్రభావితం చేశారని పలువురు రచయిత్రులు పేర్కొన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు అడ్డుకట్ట పడాలంటే.. పిల్లలకు చిన్నప్పటి నుంచే సాహిత్యం, కథలు, కవితలు దరి చేర్చాలన్నారు. అప్పుడే వారు సామాజిక పరిస్థితులపై అవగాహన పెంచుకుని, నేరాలబాట పట్టకుండా ఉంటారని సూచించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడ కె.బి.ఎన్. కళాశాలలోని యద్దనపూడి సులోచనారాణి సభాప్రాంగణంలో 3వ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలకు శనివారం శ్రీకారం చుట్టారు. నాలుగు వేదికలపై నిర్వహించిన సాహిత్య సదస్సులు, చర్చాగోష్ఠులు, కవి సమ్మేళనాలకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి మహిళా రచయితలు తరలివచ్చారు. ఎంతోమంది రచయిత్రులు సమాజ దిశదశను మార్చడంలో సఫలీకృతులయ్యారని, సమాజంపై చెరగని ముద్రను వేశారని.. హైదరాబాద్‌కు చెందిన రచయిత్రి ఆలూరి విజయలక్ష్మి పేర్కొన్నారు. 'మహిళాభ్యుదయ సాహిత్యం-కథ, నవల' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళా రచయితలు అలివేణి, మేరీ కృపాబాయి, నామని సుజనాదేవి, ▶మిగతా 2లో



## విశాఖ తూర్పు నావికాదళంలో కొలువుదీరిన 'మహేంద్రగిరి'

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 12)**
మారుతున్న వ్యూహాత్మక పరిస్థితులను దృష్టిలోఉంచుకొని భారత నావికాదళం అప్రమత్తంగా ఉందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. విశాఖ తూర్పు నావికాదళంలో యుద్ధనౌక ఐఎన్ఎస్ 'మహేంద్రగిరి' కమిషనింగ్ వేడుకకు రక్షణమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యుద్ధనౌకను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. "భవిష్యత్తులో యుద్ధాల స్వభావం పూర్తిగా మారిపోతోంది. డ్రోన్లు, సైబర్ దాడుల రూపంలో సవాళ్లు ఎదరయ్యే ప్రమాదం ఉంది. సాంకేతికంగా ఇంకా బలంగా ఉండేలా నూతన ఆవిష్కరణలకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రక్షణ రంగాన్ని ▶మిగతా 2లో



## రాజధానిపై విషం చిమ్మేందుకు గొడ్డలిపార్టీ నానా తంటాలు నక్కా ఆనందబాబు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 12)**
రాజధాని అమరావతిపై విషం చిమ్మడాన్ని గొడ్డలి పార్టీ ఆపడం లేదని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. "అమరావతిని అడ్డుకోవడానికే అరశాతం మంది రైతులను జగన్ వాడుకుంటున్నారు. అంతేతప్ప వాళ్లపై ప్రేమతో కాదు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు, రాజధానిపై విషం చిమ్మేందుకు గొడ్డలి పార్టీ నానా తంటాలు పడుతోంది. అమరావతికి 99.50 శాతం మంది రైతులు తమ భూములను త్యాగం చేశారు. భూములివ్వట్లేదని చెప్పిన అరశాతం రైతులను అడ్డుపెట్టుకుని వైకాపా కుతంత్రాలు చేస్తోంది" అని నక్కా ఆనందబాబు విమర్శించారు.



## మొదటిపేజీ తరువాయి

# పెద్ద కుటుంబమే శ్రీరామ రక్ష

సాంకేతికత, ఆధ్యాత్మికతతో ప్రపంచాన్ని జయించొచ్చు

టెక్నాలజీ, నాలెడ్జి, అవకాశాలతోపాటు యువత నాయకత్వ లక్షణాలనూ అందిపుచ్చుకోవాలి. సాంకేతికత, ఆధ్యాత్మికత యువతలో ఉంటే ప్రపంచాన్ని జయించే శక్తి సొంతమవుతుంది. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వాడాలి. తెలంగాణలో పోక్సో కేసులో నిందితుడు కుటుంబాన్ని హత్య చేయడం దారుణం' అని చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పాపులేషన్ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్ డాక్యుమెంట్‌ను ఆయన ఆవిష్కరించారు. జనాభా స్థిరత్వానికి సంతానోత్పత్తి రేటు 2.1 ఉండాలని, ఏపీలో 1.5కి పడిపోయిందని వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. శిశు, వృద్ధుల సంరక్షణలో ఏటా 10 వేల మందికి శిక్షణ ఇచ్చేలా ఐదు జిల్లాల్లో ప్రత్యేక కోర్సులు ప్రారంభించనున్నట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ కేవీఎన్ చక్రధరబాబు చెప్పారు. కార్యక్రమంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఏపీ సృజనాత్మక, సాంస్కృతిక మండలి ఛైర్‌పర్సన్ తేజస్విని, కలెక్టర్ లక్ష్మీశ, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పిల్లలు పుట్టని దంపతులకు వైద్యసేవలందించాలి

### బృంద చర్చలో ఐఐఎండీ ఛైర్మన్ డాక్టర్ ఇరుదయ రాజన్

ఎన్నికల కోసం కాకుండా రాష్ట్రాభివృద్ధిపైనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిసారించారని.. రాష్ట్ర జనాభా నిర్వహణ విధానంలో ఇది ప్రతిబింబిస్తోందని కేరళలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైగ్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఐఐఎంఏడీ) ఛైర్మన్ డాక్టర్ ఎస్.ఇరుదయ రాజన్ ప్రశంసించారు. 'స్వర్ణాంధ్రలో సమతుల్యత- కుటుంబ విలువలు, సుస్థిరత- ఆర్థికాభివృద్ధి' అంశంపై విజయవాడలో నిర్వహించిన బృంద చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి వెయ్యి మంది పిల్లల్లో 15 మంది తొలి ఏడాదిలోనే మరణిస్తున్నారని, వీటిని తగ్గించడంపై దృష్టిపెట్టాలని సూచించారు. పిల్లలు పుట్టని దంపతులకు వైద్య సేవలు పెంచాలన్నారు. సిగ్మా రీసెర్చ్, కన్సల్టింగ్ సీఈవో డాక్టర్ యు.వి.సోమయాజులు మాట్లాడుతూ పిల్లల్ని కనడానికి ఆర్థిక ఇబ్బందులు లాంటివి అడ్డంకిగా మారాయన్నారు. ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ డాక్టర్ కల్పన గోవింద్ ఆప్టే, వివిధ విశ్వవిద్యాలయాలు, ప్రముఖ సంస్థల ప్రతినిధులు డాక్టర్ దివ్యబాలన్, డాక్టర్ సాయిసుజాత, డాక్టర్ పి.శివకుమార్, డాక్టర్ కునాల్‌కేసరి పాల్గొన్నారు.

# ముంబై వెళ్లి పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

క్రితం ఆసుపత్రికి చేరుకున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పవన్ కల్యాణ్ చాలాకాలంగా భుజం నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. సినిమా షూటింగుల సమయంలో అయిన పాత గాయాలు ఇప్పుడు తీవ్రం కావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలి ఎన్నికల ప్రచార సమయంలో కూడా తీవ్రమైన నొప్పిని భరిస్తూనే ఆయన కూటమి తరఫున ప్రచారం నిర్వహించారు.

ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో వైద్యుల బృందం పవన్ కల్యాణ్‌కు సుమారు మూడున్నర గంటల పాటు శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. ఇటీవలే సైనస్ సమస్యకు కూడా ఆయన ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసిందే. తాజాగా భుజం శస్త్రచికిత్స అనంతరం పవన్ కల్యాణ్ కోలుకుంటున్నారు.

# ఇరాన్ లో కీలక పరిణామం... మొజ్తబా ఖమేనీ ప్రజల ముందుకు వచ్చేందుకు ముహూర్తం ఖరారు

ఈ కార్యక్రమానికి దేశంలోని కీలక నేతలు హాజరుకానున్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో అయతుల్లా అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన తర్వాత ఇరాన్-అమెరికా మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. తండ్రి మరణానంతరం మొజ్తబా ఖమేనీని ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ప్రకటించారు. అయితే, అప్పటి నుంచి ఆయన అజ్ఞాతంలోనే ఉన్నారు. భద్రతా కారణాల రీత్యా ఆయన బయటకు రావడం లేదని అధికారులు తెలిపారు. ఇజ్రాయెల్ నుంచి హత్యకు గురయ్యే ప్రమాదం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో ఆయన తన తండ్రి, భార్య అంత్యక్రియలకు సైతం హాజరుకాలేదు.

ఇదే సమయంలో మొజ్తబా ఆరోగ్యంపై కూడా తీవ్రస్థాయిలో ఊహాగానాలు వ్యాపించాయి. ఫిబ్రవరి 28 దాడిలో ఆయన గాయపడ్డారని, చికిత్స తీసుకుంటున్నారని వార్తలు వచ్చాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం ఆయన ఆరోగ్యంపై సందేహాలు వ్యక్తం చేశారు. దాడుల్లో ఆయన ముఖం రూపురేఖలు మారిపోయి ఉండొచ్చని అన్నారు. అయితే, ఈ వాదనలను ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. మొజ్తబా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని స్పష్టం చేస్తూ, ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇటీవల ఆయన కొత్త ఫోటోను కూడా విడుదల చేసింది.

ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల నడుమ, మొజ్తబా ఇటీవల సోషల్ మీడియా వేదికగా ఒక కీలక ప్రకటన చేశారు. తన తండ్రి మరణానికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని ఆయన శపథం చేశారు. ఈ ప్రకటన తర్వాత గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో, మొజ్తబా తొలిసారి బహిరంగంగా కనిపించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన నిజంగా ఈ కార్యక్రమానికి హాజరవుతారా? వస్తే తన ప్రసంగంలో ప్రతీకారంపై ఎలాంటి సందేశం ఇస్తారు? అనే అంశాలపై అంతర్జాతీయంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# సాహిత్యాన్ని పిల్లల దరి చేర్చాలి

లలితా వాశిష్ట తదితరులు మాట్లాడారు.

అభ్యుదయ సాహిత్యానికి అవధులు లేవని హైదరాబాద్‌కు చెందిన రచయిత్రి చాగంటి కృష్ణకుమారి పేర్కొన్నారు. 'మహిళాభ్యుదయ సాహిత్యం- వివిధ ప్రక్రియలు' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మన చుట్టూ ఉన్న సమాజం నుంచే అనేక రచనలు పుట్టుకొస్తాయన్నారు. రచయిత్రులు డాక్టర్ ప్రభల జానకి, లక్కరాజు నిర్మల, రాజ్యశ్రీ, శ్రీదేవి, సుజాతామూర్తి, లలితాప్రవల్లిక, అన్నపూర్ణ, శ్రీలక్ష్మి, సుహాసిని, లీలాసుష్మా, రమా శాండిల్య మాట్లాడారు. రచయితలు నేటి యువతకు చేరేలా రచనలు చేయాలని హైదరాబాద్‌కు చెందిన రచయిత్రి పుట్టపర్తి నాగపద్మిని పిలుపునిచ్చారు. 'మహిళాభ్యుదయం- కవిత'పై ప్రముఖ రచయిత్రి చిల్లర భవానీదేవి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో నాగపద్మిని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రచయిత్రులు అంకం దుర్గా సుందరి, ఉరిమళ్ల సునంద, ఓలేటి ఉమా సరస్వతి, కోగంటి ఉషారాణి, కోపల్లె మణి, నండూరి సుందరీనాగమణి, పింగళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. మాతృభాషపై యువతకు ఆసక్తి పెంచేలా రచనలు ఉండాలని సూచించారు.

మహాసభలకు హాజరైన గుత్తికొండ సుబ్బారావు, మండలి బుద్ధప్రసాద్, నన్నపనేని రాజకుమారి, ఓల్గా, జస్టిస్ పి.వి.జ్యోతిర్మయి, మంత్రి అనిత, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, చలసాని ఆంజనేయులు, శ్రీనివాస్, నారాయణరావు

### నేరాల్ని ఆపే శక్తి పుస్తకాలకుంది: మంత్రి అనిత

నేరం జరిగాక పోలీసుల అవసరం వస్తుందని.. ఆ నేరమే జరగకుండా చేయగలిగే శక్తి పుస్తకానికి ఉందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. మహాసభల్లో పురస్కారాల ప్రదానోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'పోలీసుల చేతుల్లోని తుపాకుల కంటే రచయితల చేతుల్లోని కలాలే గొప్పవి. అందుకే తెలుగు సాహిత్యం ద్వారా సేవ చేస్తున్న రచయిత్రులందరికీ పాదాభివందనాలు. మా నాన్న చిన్నప్పుడు ఒక పుస్తకాన్ని ఇచ్చేవారు. అది పక్కన ఉంటే ఎంతో ధైర్యంగా ఉండేది. నక్సలిజం, ఫ్యాక్షనిజం కంటే ప్రస్తుతం సోషల్‌మీడియా సమస్యగా మారింది. తల్లి, భార్య చదవలేని, వినలేని భాషలో అవమానపరుస్తున్నారు' అని పేర్కొన్నారు.

### విద్యతోనే మహిళా సాధికారత

మరో ముఖ్యఅతిథి, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.వి జ్యోతిర్మయి మాట్లాడుతూ.. 'తెలుగుభాషపై ఉన్న ప్రేమే నన్ను ఇక్కడికి తీసుకొచ్చింది. మహిళా దినోత్సవాలు ఎన్ని నిర్వహించినా విద్యతోనే సాధికారత సాధ్యం. గతంలో జూనియర్ సివిల్ జడ్జిల ఎంపికలో పురుషుల శాతం ఎక్కువ ఉండేది. ఇప్పుడు మహిళల సంఖ్య పెరిగింది' అని చెప్పారు. మహాసభల గౌరవాధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఇతర దేశాల్లో మనవాళ్లు కాపాడుతున్నారని, తెలుగు గడ్డపై ఆ తపన లోపించడం బాధాకరమని అన్నారు. నన్నపనేని రాజకుమారి, ప్రముఖ రచయిత్రి ఓల్గా, మహాసభల గౌరవ కార్యనిర్వాహక అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, జి.వి.పూర్ణచందు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల మెట్ల మార్గంలో భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టండి

చేశారు. "భక్తులను నిరంతరం అప్రమత్తం చేయాలి. సున్నితమైన ప్రాంతాల్లో దట్టంగా పెరిగిన పొదలను తొలగించి, మార్గం స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టాలి. యాత్రికులు గుంపులు గుంపులుగా వెళ్లేలా అవగాహన కల్పించాలి. చిరుత సంచారం వార్తలతో భక్తులు ఆందోళనకు గురికాకుండా, వారికి భరోసా కల్పించేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు.

# విశాఖ తూర్పు నావికాదళంలో కొలువుదీరిన 'మహేంద్రగిరి'

మరింత బలోపేతం చేసే దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నాం. అత్యాధునిక, సరికొత్త యుద్ధనౌకలను నావికాదళం సమకూర్చుకుంటోంది. స్వదేశీ నైపుణ్యంతో రూపుదిద్దుకొని సేవలందించేందుకు మహేంద్రగిరి సిద్ధమైంది. శత్రు రాడార్లకు చిక్కకుండా కడలిలో దూసుకుపోవడం దీని ప్రత్యేకత. భవిష్యత్తులోనూ మరిన్ని ఆవిష్కరణలు రాబోతున్నాయి" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# సినిమా థియేటర్లలో 'ఓటరు సవరణ' అవగాహన దృశ్యాలు తప్పక ప్రదర్శించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 12)**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని సినిమా థియేటర్లలో ఈ నెల 14వ తేదీ వరకు ప్రత్యేక ప్రచార దృశ్యాలు, చిత్రాలను తప్పకుండా ప్రదర్శించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ ఆదేశాల మేరకు ఇప్పటికే జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా థియేటర్ యాజమాన్యాలకు అవసరమైన సూచనలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు.

### కలెక్టర్ జారీ చేసిన ముఖ్య ఆదేశాలు

ప్రతి సినిమా ప్రారంభానికి ముందు, అలాగే విరామ సమయంలో (ఇంటర్వెల్) ఈ నెల 14వ తేదీ వరకు తప్పనిసరిగా ఓటరు అవగాహన దృశ్యాలను నిరంతరాయంగా ప్రదర్శించాలి. ఆయా మండలాల పరిధిలోని రెవెన్యూ అధికారులు సంబంధిత సినిమా థియేటర్ యాజమాన్యాలకు తగిన సూచనలు అందిస్తూ, ఆదేశాలు అమలు జరిగేలా చూడాలి. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

# 110 మందికి ఉచిత వైద్య సేవలు







**(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, జులై 12)**

ఒంగోలు అమర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వలేటివారిపాలెంలో ఉచిత వైద్య శిబిరంలో 110 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక పాత పంచాయతీ ఆఫీసు వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో అమర్ హాస్పిటల్స్ వైద్యులు సేవలు అందించారు. ఈ శిబిరంలో బీపీ, ఈసిజి, ఎముకల పటుత్వ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం లో సాధారణ వైద్య నిపుణులు, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు, సాధారణ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు రోగులను పరీక్షించారు. వైద్యులు, డాక్టర్ అమర్నాథ్, డాక్టర్ దివ్య, డాక్టర్ రమేష్ తో పాటు నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారని అమర్ హాస్పిటల్ ప్రతినిధి రఘు వంశీ తెలిపారు.



# మంత్రి స్వామి చేతుల మీదుగా "మన భారతీయ నైతిక విలువలు" పుస్తకావిష్కరణ

**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 12)**

పాత సింగరాయకొండ పంచాయతీ, గవదగట్లవారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న అర్రిబోయిన రాంబాబు సంకలనం చేసిన "మన భారతీయ నైతిక విలువలు" పుస్తకాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, మంచి వ్యక్తిత్వ వికాసం ప్రాథమిక స్థాయి నుంచే పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు రామాయణం, మహాభారతం, భాగవతం వంటి భారతీయ ఇతిహాసాలు, పురాణాలలోని స్ఫూర్తిదాయకమైన కథలను విద్యార్థులకు బోధించాలని సూచించారు. ప్రభుత్వం కూడా ప్రముఖ ప్రవచనకారులు చాగంటి కోటేశ్వరరావు,గరికపాటి నరసింహారావు వంటి వారి ద్వారా పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక నైతిక విలువల తరగతులు నిర్వహించేందుకు కృషి చేస్తోందని తెలుపుతూ రాంబాబును అభినందించారు. పుస్తక రచయిత అర్రిబోయిన రాంబాబు మాట్లాడుతూ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు డోలా సువర్ణ పద్మావతి గారి మార్గదర్శకత్వంలో భారతీయ ఇతిహాసాల్లోని నైతిక విలువలను ఆధారంగా చేసుకుని 20 కథలతో ఈ పుస్తకాన్ని రూపొందించడం ఆనందంగా ఉందన్నారు. చిన్నారుల్లో చిన్న వయస్సు నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ అలవడేలా రంగురంగుల చిత్రాలతో కూడిన కథలను పుస్తకంలో పొందుపరిచామని తెలిపారు. ఈ పుస్తకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింపజేయడం తన జీవితంలో ఒక చిరస్మరణీయ ఘట్టమని, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబటి బ్రహ్మయ్య, ప్రసాద్, రాంబాబు, జనసేన నాయకులు ఐనాబత్తిన రాజేశ్, సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ 3 నెలలు పొడిగించాలి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)**

ఈనెల 14 వ తారీఖుతో సర్ ప్రక్రియ ముగుస్తున్న తరుణంలో మరో మూడు నెలలు గడువు పెంచాలని సిపిఐ మార్కాపురం జిల్లా సమితి సభ్యుడు కె వెంకటరత్నం ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాపితంగా ఇప్పటివరకు 48 శాతం ఓట్లు రిజిస్ట్రేషన్ అవ్వలేదని, అందువల్ల గడువు పెంచాలని కోరారు. సర్ ప్రక్రియ పై బిఎల్ వోలు గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉండగా అలాంటి ప్రక్రియ ఎక్కడ జరగలేదన్నారు. జిల్లా కలెక్టర్లు స్పందించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టాలన్నారు. సర్ ప్రక్రియ పూర్తి అయ్యే నాటికి 20 కోట్ల ఓట్లు తొలగించే కార్యక్రమం జరుగుతుందని విమర్శించారు. చని పోయిన వారి, దేశాల నుండి వచ్చిన వారి ఓట్లు తొలగిస్తే అభ్యంతరం లేదు గాని సర్ పేరుతో బీజేపీకి వ్యతిరేకంగా ఉండే నిజమైన ఓటర్లను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఏద్దేవా చేశారు. ఓటు నమోదుకు గతంలో రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, పాస్ పోర్ట్ ప్రామాణికంగా ఉండేవని ఇప్పుడు అవేమి పనికి రావంటున్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ సభ్యత్వం కార్డులు మాత్రమే ప్రామాణికమా అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం, ప్రజా స్వామిక హక్కుల పైన, విపరీతంగా పెరిగిపోతున్న ధరల పైన, భారత కమ్యూనిష్టు పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుండి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమనికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. దేశంలో, రాష్ట్రం లో ఉన్న అన్ని సమస్య ల పైన పెద్ద ఎత్తున క్యాంపెయిన్ చేస్తున్నామని, దీనికి ప్రజలు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వం పైన సెప్టెంబర్ 1వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిస్తూ రాంలీల మైదానంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందన్నారు.







ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
13.07.26 సోమవారం

# అభివృద్ధేమో జానెడు...
# ఖర్చేమో బారెడు...

అస్తవ్యస్తంగా పొదిలి మున్సిపాల్టీ
గత కమీషనర్ కె ఎల్ నారాయణరెడ్డి
హయాంలో భారీగా ఖర్చులు
అభివృద్ధి పేరుతో జేసీబీలకు రూ.20 లక్షలు
మోటారు రిపేరు సామానుకు ఓ దుకాణంలో
రూ.15 లక్షలు బిల్లులు పెండింగ్
మెకానిక్ షాపు యజమానికి రూ.3 లక్షలు
ఆ నాటి కమిషనర్ చేసిన పనులకు
సంబంధించిన బిల్లులు
ఏ కమిషనర్ చేయని వైనం
బిల్లులు రాక లబోదిబోమంటున్న వ్యాపారులు,
జేసీబీ యజమానులు
ఇదీ పొదిలి మున్సిపాల్టీ పరిస్థితి
నూతన కమిషనర్ అయినా ఆ బిల్లులు
చెల్లిస్తారో లేదో చూడాలి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)

పేరుకు మున్సిపాల్టీ కానీ గ్రామ పంచాయతీ కన్నా అధ్వాన్నంగా ఉంది అభివృద్ధి.... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పొదిలి మన్సిపాల్టీ కమిషనర్‌లుగా పని చేసిన చాలా మంది వారి ఆర్థిక మూలాలు పెంచుకోవాడనికి పని చేశారే తప్ప పొదిలి అభివృద్ధి కోసం పాటుపడిన వారు తక్కువనే చెప్పవచ్చు. ఆ కోవకు చెందిన వారిలో సుమారు 9 నెలల పాటు పని చేసిన కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి ఒకరు. ఆయన కర్నూలు జిల్లాలో చేసిన విధంగానే పొదిలి మున్సిపాల్టీని అభివృద్ధి చేయాలని ధృడసంకల్పంతో పని చేశారు. అయితే ఆయన చేసిన చిన్న చిన్న పొరపాట్లు ఆయన పై ప్రజల్లో తీవ్ర అసహనం కల్గించింది. అయితే ఆయన హయాంలో దాదాపు రూ.50 లక్షలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలుస్తోంది. అయితే ఆ నాడు ఆయన మాటలు నమ్మి పట్టణంలోని చాలా మంది వ్యాపారులు, జెసిబి యజమానులు, ఇతర చిన్న చిన్న మెకానిక్‌లు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు రోజుల క్రితం ఓ జేసీబి యజమాని వచ్చి తాను పని చేసిన జేసీబీ పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని కమిషనర్‌కు మొరపెట్టుకున్నారు. తాను తన ఇంటి పని చేసుకోలేదని ప్రజలకు అవసరమని చెప్పి అప్పటి కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి దగ్గరుండి పనులు చేయించారని, కానీ నేటికీ తమ బిల్లులు మాత్రం ఏ అధికారి ఇవ్వడం లేదని ఇలాగే బిల్లులు చెల్లించకపోతే తాను ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని భోరుమన్నాడు. ఒక్క జేసీబీ పనులకు సుమారు రూ.20 లక్షలు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. అదే విధంగా పొదిలి మన్సిపాల్టీలో నీటి విడుదల కు సంబంధించి నూతన బోర్లు, వాటికి అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు పొదిలి పట్టణంలోని ఒకే ఒక్క షాపు యజమాని మున్సిపాల్టీ పై ఎంతో నమ్మకంతో సుమారు రూ.15 లక్షల విలువ చేసే వస్తువులు అందించారు. అయితే ఇప్పటి వరకు ఒక్క రూపాయి బిల్లు కూడా ఆమోదం పొంద లేదని సమాచారం. దీంతో సదరు వ్యాపార సంస్థ వారు తీవ్ర ఆవేదన వ్యక్తం




చేస్తున్నారు. అలాగే ఓ మెకానిక్‌కు కూడా దాదాపు రూ.3 లక్షల మేర బకాయి ఉన్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద ఒకప్పటి కమిషనర్‌లు కె ఎల్ నారాయణరెడ్డి, పి శ్రీనివాసులు పని చేసిన కాలంలోనే ఈ పనులు మొత్తం చేయడం జరిగింది. కానీ ఆయన వెళ్ళిపోయిన తర్వాత ముగ్గురు కమిషనర్ లు మారారు. అయినా నేటికీ ఏ ఒక్కరికి కూడా ఒక్క బిల్లు కూడా మంజూరు చేయని పరిస్థితి. ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మున్సిపాల్టీకి అవసరమైన స్టేషనరీ కూడా వ్యాపారులు అప్పు ఇచ్చే పరిస్థితి ఉండదనిపిస్తుంది. మరి నూతనంగా బాధ్యతలు చేపట్టే కమిషనర్ అయినా ఆ బిల్లులు చేస్తారో లేక నా హయాంలో పనులు జరగలేదని బిల్లులు పెండింగ్‌లో పెడతారే వేచి చూడాల్సిందే....!

**అధిక శాతం కమిషనర్లు వారి జేబులు నింపుకున్న వారే.....**

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పని చేసిన కమిషనర్లలో అధిక శాతం మంది వారి జేబులు నింపుకునేందుకు పని చేశారే తప్ప పొదిలిని అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. కానీ డబ్బులు మాత్రం అధికంగా ఖర్చు చేశారు.. డబ్బులు ఖర్చు చేసినా నేటికీ పట్టణంలో ఆక్రమణల తొలగింపు, ఇతర శానిటేషన్ పనులు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయి. ఆక్రమణలు తొలగించిని అవే ప్రాంతాల్లో ప్రజలు తిరిగి వాటిని ఆక్రమించుకుని తమ వ్యాపారాలు సాగిస్తున్నారు. కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న చాలా మంది కమిషనర్లు వారి స్వంత బిల్లులు చేసుకున్నారే తప్ప ప్రజలకు అవసరమైనవి, పొదిలి అభివృద్ధి ఖర్చు చేసింది నామమాత్రమనే చెప్పవచ్చు. కనీసం సాగర్ నీరు కూడా వారానికి ఒక సారి కూడా ఇవ్వలేని దుస్థితిలో మున్సిపాల్టీ అధికారులు ఉన్నారు. ఎక్కడైనా రిపేర్లు వచ్చినా వెంటనే చేయలేని పరిస్థితిలో మున్సిపాల్టి ఉంది. మరి రాబోయే నూతన కమిషనర్ అయినా పొదిలిని అభివృద్ధి చేస్తారో లేదో చూడాలి మరి...!

## ఒంగోలులో పర్యటించిన రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు



2026-27

| 1 | 2 | 3 | | | | 5 | | | | | 6 | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | a | b | c | d | a | b | c | d | e | a | b | c | d |
| S.No | Panchayat | HH issued jobcards | | | | No. of Persondays generated | | | | | Families Completed 100 Days | | | |
| | | SCs | STs | Others | Total | SCs | STs | Others | Total | Women | SCs | STs | Others | Total |
| 1 | CHAPALA MADUGU | 279 | 8 | 788 | 1075 | 8926 | 209 | 22107 | 31242 | 15470 | 0 | 0 | 2 | 2 |
| 2 | GANGAVARAM | 207 | 0 | 477 | 684 | 3923 | 0 | 12822 | 16745 | 8477 | 1 | 0 | 0 | 1 |
| 3 | GARAPENTA | 0 | 284 | 0 | 284 | 0 | 5902 | 0 | 5902 | 3069 | 0 | 1 | 0 | 1 |
| 4 | ISUKATRIPURAVARAM | 535 | 285 | 1095 | 1915 | 10587 | 4012 | 43526 | 58125 | 29937 | 2 | 0 | 11 | 13 |
| 5 | KAVALA KUNTLA | 133 | 3 | 621 | 757 | 5224 | 182 | 28840 | 34246 | 17561 | 0 | 1 | 6 | 7 |
| 6 | KOMAROLU | 204 | 154 | 615 | 973 | 5530 | 5230 | 16121 | 26881 | 13284 | 0 | 1 | 1 | 2 |
| 7 | MALLAPALEM | 207 | 126 | 375 | 708 | 9344 | 3315 | 8178 | 20837 | 10733 | 0 | 0 | 0 | 0 |
| 8 | MANE PALLI | 109 | 50 | 606 | 765 | 3728 | 1687 | 26089 | 31504 | 16805 | 0 | 0 | 0 | 0 |
| 9 | MARRIVEMULA | 199 | 8 | 810 | 1017 | 2113 | 37 | 16359 | 18509 | 8995 | 0 | 0 | 0 | 0 |
| 10 | MUTUKULA | 405 | 59 | 822 | 1286 | 4585 | 0 | 10256 | 14841 | 8495 | 0 | 0 | 0 | 0 |
| 11 | NARA JAMULA THANDA | 2 | 282 | 10 | 294 | 37 | 6474 | 90 | 6601 | 3174 | 0 | 0 | 0 | 0 |
| 12 | NAYUDUPALEM | 243 | 1 | 384 | 628 | 6697 | 45 | 19347 | 26089 | 13648 | 0 | 0 | 0 | 0 |
| 13 | PEDDA PRC | 4 | 426 | 0 | 430 | 214 | 20709 | 0 | 20923 | 10635 | 1 | 4 | 0 | 5 |
| 14 | PIDIKITIVARI PALLI | 65 | 0 | 574 | 639 | 3616 | 0 | 23303 | 26919 | 13090 | 0 | 0 | 0 | 0 |
| 15 | PULLALA CHERUVU | 542 | 240 | 1372 | 2154 | 16773 | 4471 | 32205 | 53449 | 27453 | 0 | 0 | 1 | 1 |
| 16 | RACHA KONDA | 275 | 48 | 884 | 1207 | 4614 | 211 | 17423 | 22248 | 11704 | 0 | 0 | 0 | 0 |
| 17 | SATHA KODU | 301 | 104 | 478 | 883 | 6299 | 2476 | 17727 | 26502 | 14233 | 1 | 2 | 4 | 7 |
| 18 | SUDHAKURAVA THANDA | 4 | 209 | 11 | 224 | 136 | 12388 | 612 | 13136 | 7771 | 0 | 18 | 0 | 18 |
| 19 | YENDRA PALLI | 190 | 68 | 130 | 388 | 3132 | 1227 | 2142 | 6501 | 3261 | 0 | 0 | 0 | 0 |
| | Total | 3904 | 2355 | 10052 | 16311 | 95478 | 68575 | 297147 | 461200 | 237795 | 5 | 27 | 25 | 57 |

# కూటమి పాలనలో ఎస్సీ కుటుంబాలకు

## ఉపాధి హామీ పనిదినాలు తగ్గాయా?

## ఎస్సీ కుటుంబాల ఉపాధిపై గణాంకాలు ఏం చెబుతున్నాయి?

**100 రోజుల పని పూర్తి చేసిన ఎస్సీ కుటుంబాలు కేవలం ఐదు మాత్రమే**

4

2024-25

| 1 | 2 | 3 | | | | 5 | | | | | 6 | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | a | b | c | d | a | b | c | d | e | a | b | c | d |
| S.No | Panchayat | HH issued jobcards | | | | No. of Persondays generated | | | | | Families Completed 100 Days | | | |
| | | SCs | STs | Others | Total | SCs | STs | Others | Total | Women | SCs | STs | Others | Total |
| 1 | CHAPALA MADUGU | 290 | 8 | 787 | 1085 | 8114 | 185 | 29225 | 37524 | 19057 | 1 | 0 | 2 | 3 |
| 2 | GANGAVARAM | 211 | 0 | 488 | 699 | 5147 | 0 | 19369 | 24516 | 12578 | 1 | 0 | 17 | 18 |
| 3 | GARAPENTA | 0 | 296 | 0 | 296 | 0 | 7609 | 0 | 7609 | 3662 | 0 | 10 | 0 | 10 |
| 4 | ISUKATRIPURAVARAM | 507 | 276 | 1052 | 1835 | 15437 | 8396 | 24128 | 47961 | 24645 | 7 | 19 | 32 | 58 |
| 5 | KAVALA KUNTLA | 132 | 3 | 609 | 744 | 6232 | 122 | 31402 | 37756 | 18812 | 1 | 0 | 24 | 25 |
| 6 | KOMAROLU | 226 | 180 | 649 | 1055 | 5738 | 8312 | 15752 | 29802 | 14923 | 4 | 7 | 9 | 20 |
| 7 | MALLAPALEM | 228 | 134 | 375 | 737 | 11786 | 8631 | 26092 | 46509 | 23845 | 16 | 10 | 80 | 106 |
| 8 | MANE PALLI | 111 | 59 | 665 | 835 | 5563 | 2747 | 33239 | 41549 | 22639 | 4 | 0 | 14 | 18 |
| 9 | MARRIVEMULA | 203 | 8 | 846 | 1057 | 7232 | 158 | 34290 | 41680 | 20527 | 12 | 1 | 27 | 40 |
| 10 | MUTUKULA | 424 | 59 | 798 | 1281 | 12749 | 331 | 18659 | 31739 | 16572 | 13 | 0 | 24 | 37 |
| 11 | NARA JAMULA THANDA | 2 | 309 | 4 | 315 | 129 | 18480 | 31 | 18640 | 9308 | 1 | 50 | 0 | 51 |
| 12 | NAYUDUPALEM | 251 | 2 | 397 | 650 | 14935 | 75 | 24930 | 39940 | 19769 | 13 | 0 | 10 | 23 |
| 13 | PEDDA PRC | 4 | 426 | 0 | 430 | 286 | 32394 | 0 | 32680 | 15921 | 1 | 82 | 0 | 83 |
| 14 | PIDIKITIVARI PALLI | 65 | 0 | 543 | 608 | 5510 | 0 | 34815 | 40325 | 19903 | 28 | 0 | 152 | 180 |
| 15 | PULLALA CHERUVU | 530 | 252 | 1416 | 2198 | 23181 | 1242 | 50304 | 74727 | 37915 | 4 | 0 | 15 | 19 |
| 16 | RACHA KONDA | 294 | 60 | 967 | 1321 | 9976 | 1204 | 38682 | 49862 | 24483 | 2 | 1 | 5 | 8 |
| 17 | SATHA KODU | 303 | 98 | 489 | 890 | 9392 | 3004 | 14344 | 26740 | 13881 | 13 | 2 | 21 | 36 |
| 18 | SUDHAKURAVA THANDA | 4 | 206 | 12 | 222 | 400 | 19836 | 20 | 20256 | 10905 | 4 | 169 | 0 | 173 |
| 19 | YENDRA PALLI | 210 | 75 | 133 | 418 | 5272 | 2287 | 4389 | 11948 | 5753 | 7 | 0 | 1 | 8 |
| | Total | 3995 | 2451 | 10230 | 16676 | 147079 | 115013 | 399671 | 661763 | 335098 | 132 | 351 | 433 | 916 |

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 12)

పుల్లలచెరువు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించిన గణాంకాలను పరిశీలిస్తే ఆసక్తికర అంశాలు

## చీఫ్ విప్ జీవి చొరవతో
# గొల్లపల్లి వద్ద రాస్తారోకోను విరమించిన ప్రజలు

చెరువు చుట్టూ రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించిన చీఫ్ విప్ జీవి

మట్టి ఖర్చులకు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జీవి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 12)

శ్రీశైలం వెళ్తున్న మార్గమధ్యలో మార్కాపురం జిల్లా గొల్లపల్లి గ్రామం వద్ద రోడ్డు పై జరుగుతున్న రాస్తారోకోని చూసి ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఆగి ప్రజలతో చర్చించి సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో ప్రజలు రాస్తారోకోను విరమించారు. గొల్లపల్లి గ్రామ ఎస్సీ కాలనీ అనుకొని ఉన్న చెరువులో నలుగురు పిల్లలు ప్రమాదవశాత్తు పడిపోయారు. స్థానికుల సహాయంతో ముగ్గురు పిల్లలని బయటకు తీయగా ఉప్పలపాటి తిరుమల(15) విద్యార్థి నీట మునిగి మరణించాడు. (తరువాయి 4లో...)



# వేటపాలెంలో అధిక రేట్లకు మద్యం అమ్మకాలు

## నిద్రవాస్థలో ఎక్సైజ్ శాఖ



4

(షణ్ముఖ వెలుగు, చీరాల, జులై 12)

వేటపాలెంలోని బైపాస్ రోడ్డు నందు ఉన్న ఓ మద్యం దుకాణంలో నిర్వాహకులు అధికరేట్లకు మద్యం విక్రయిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీరు సీసా, క్వాటర్ మద్యం సీసాలపై 10 రూపాయలు అదనంగా ముక్కిపిండి వసూలు

# వీలైనంత త్వరగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

4



# విశాఖకు జగన్.. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించనున్న వైసీపీ అధినేత

**ఈ నెల 14న విశాఖకు వెళ్లనున్న జగన్**
**బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు పరామర్శ**
**ప్రభుత్వ వైఫల్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డ వైసీపీ నేతలు**
**సీఎం, డిప్యూటీ సీఎం మౌనంపై వైసీపీ విమర్శలు**
**ప్రమాదం నుంచి బయటపడిన మత్స్యకారుడితోనూ జగన్ భేటీ**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 12)**
వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. ఇటీవల సముద్రంలో జరిగిన పడవ ప్రమాదంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలను ఆయన పరామర్శించనున్నారు. ఈ నెల 14వ తేదీన జగన్ పర్యటన ఖరారైంది.

ఈ పర్యటన వివరాలను వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆదివారం వెల్లడించారు. జూలై 14న ఉదయం 10:30 గంటలకు జగన్ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారని, అక్కడి నుంచి నేరుగా దక్షిణ నియోజకవర్గంలోని జబ్బరుపేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను ఓదార్చుతారని తెలిపారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన కరి చిన్నాతో పాటు అతని కుటుంబ సభ్యులతోనూ జగన్ మాట్లాడతారని చెప్పారు.

ఈ సందర్భంగా కేకే రాజు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తీరానికి కేవలం 8 నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదం జరిగినా, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరడానికి 20 గంటల సమయం పట్టిందని ఆరోపించారు. కోస్ట్ గార్డ్, నేవీ, మెరైన్ పోలీసు, మత్స్య, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారని అన్నారు.

గల్లంతైన వారి ఆచూకీ లభించకముందే రెస్క్యూ ఆపరేషన్‌ను నిలిపివేయడాన్ని ఆయన తప్పుబట్టారు. జిల్లాకు చెందిన హోం మంత్రి అనిత బాధితులను పరామర్శించకపోవడం దారుణమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు ఈ విషాదంపై మౌనంగా ఉన్నారంటూ విమర్శించారు.

జూలై 4న గంగవరం తీరానికి 10 నాటికల్ మైళ్ల దూరంలో ఏడుగురు మత్స్యకారులతో వెళ్లిన మర పడవ బోల్తా పడిన విషయం తెలిసిందే. వీరిలో ఒకరు ప్రాణాలతో బయటపడగా, ఆరుగురి ఆచూకీ లభించలేదు. నాలుగు రోజుల పాటు నేవీ, కోస్ట్ గార్డ్ గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో ఆపరేషన్‌ను నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం గల్లంతైన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.

# పవన్ రెండో భుజానికి కూడా సమస్య ఉందని వైద్యులు చెప్పారు

**ముంబై ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు**
**భుజానికి మూడున్నర గంటల పాటు ఆపరేషన్ జరిగిందని వెల్లడి**
**పవన్‌కు మూడు వారాల పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు**
**ప్రజల మధ్యలో ఉన్నప్పుడు ఒత్తిడి కారణంగానే పవన్‌కు గాయమైందని వెల్లడి**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 12)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో భుజానికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఆదివారం ఆయన ముంబై వెళ్లి ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పవన్ ఆరోగ్య పరిస్థితిని, వైద్యుల సూచనలను వివరించారు.

**అభిమానుల తాకిడి వల్లే సమస్య**

పవన్ కల్యాణ్ ఎప్పుడూ ప్రజల సేవలోనే ఉంటారని, వారి మధ్యకు వెళ్లినప్పుడు తనను తాను మరిచిపోతారని చంద్రబాబు అన్నారు. "పవన్ ఎక్కడికి వెళ్లినా పెద్ద సంఖ్యలో జనం వస్తారు. ఆ సమయంలో తోపులాట, ఒత్తిడి సర్వసాధారణం. ఈ ఒత్తిడి కారణంగానే ఆయన భుజానికి సమస్య వచ్చింది. ఇది ఈరోజు వచ్చింది కాదు, చాలా కాలంగా ఈ నొప్పితో బాధపడుతున్నారు. చివరకు ఇక్కడికి వచ్చి అత్యుత్తమ వైద్యుల చేత ఆపరేషన్ చేయించుకున్నారు. దాదాపు మూడున్నర గంటల పాటు ఈ ఆపరేషన్ జరిగింది" అని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం పవన్ వేగంగా కోలుకుంటున్నారని, త్వరలోనే పూర్తి ఆరోగ్యవంతులవుతారనే విశ్వాసం ఉందని చెప్పారు.

వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్‌కు మూడు వారాల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని చంద్రబాబు పేర్కొన్నారు. ఆ తర్వాత ఫిజియోథెరపీ చేయించుకోవాల్సి ఉంటుందని వివరించారు. "పవన్ రెండో భుజానికి కూడా కొంచెం సమస్య ఉంది. దానికి ప్రస్తుతానికి ఫిజియోథెరపీ, వ్యాయామాలు చేయాలని వైద్యులు సూచించారు. ఆరు నెలల తర్వాత పరిస్థితిని సమీక్షించి, అవసరమైతే తదుపరి చర్యలు తీసుకుంటారు" అని చంద్రబాబు వెల్లడించారు.

**జాతీయ అంశాలపై స్పందన**

ఈ సందర్భంగా చంద్రబాబు పలు జాతీయ అంశాలపై కూడా మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "ప్రధాని మోదీ వల్ల ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవం పెరిగింది. ఆయన కేవలం భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడే శక్తివంతమైన నాయకుడు. నేడు ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక సమస్యలతో సతమతమవుతుంటే, భారతదేశం మాత్రం స్థిరంగా అధిక వృద్ధి రేటును సాధిస్తోంది. దీనికి కారణం మోదీ నాయకత్వమే. సరైన సమయంలో, సరైన ప్రదేశంలో, సరైన నాయకుడు ఉండటం వల్లే ఇది సాధ్యమవుతోంది. ఆయన నాయకత్వంలో 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందనే పూర్తి విశ్వాసం నాకుంది" అని చంద్రబాబు అన్నారు.

వియత్నాం పడవ ప్రమాదంపై మాట్లాడుతూ.. అది చాలా దురదృష్టకరమైన సంఘటన అని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపారు. మృతదేహాలను వెనక్కి తీసుకువస్తున్నామని, అక్కడున్న వారిని సురక్షితంగా వెనక్కి పంపే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇక ఉత్తరప్రదేశ్ లో అయోధ్య ఘటనపై మాట్లాడుతూ.. ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, విచారణ జరుగుతున్నందున కొంత సమయం వేచి చూడాలన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో యూసీసీ కమిటీ ఏర్పాటును స్వాగతిస్తూ.. ఒకప్పుడు 'బెంగాల్ ఈరోజు ఆలోచించింది, దేశం రేపు ఆలోచిస్తుంది' అనే వారని, మధ్యలో ఆగిపోయిన ఆలోచన ఇప్పుడు మళ్లీ మొదలైందని, బెంగాల్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు.

రాహుల్ గాంధీ గురించి అడిగిన ప్రశ్నకు, నాయకుల పనితీరును బట్టే ప్రజలు అంచనా వేస్తారని, సమస్యల్లో ఉన్న ప్రజలకు అండగా ఉన్నప్పుడే నాయకులకు విశ్వసనీయత లభిస్తుందని చంద్రబాబు పరోక్షంగా చురకలు అంటించారు. అనంతరం, పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వైద్యుల నివేదికను చంద్రబాబు మీడియాకు అందించారు.

# చీఫ్ విప్ జీవి చొరవతో గొల్లపల్లి వద్ద రాస్తారోకోను విరమించిన ప్రజలు



దీంతో ఆగ్రహానికి గురైన ఎస్సీ కాలనీవాసులు, గ్రామస్తులు కలిసి కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. చెరువు నిరుపయోగంగా ఉందని, చెరువు చుట్టూ ఎటువంటి భద్రత ఏర్పాట్లు లేకపోవడం వలన తలచు ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే అనేకమంది పిల్లలు, పెద్దలు ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించారని ఈ చెరువును వెంటనే తొలగించాలని, లేదా చెరువు చుట్టూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలు రాస్తారోకో చేశారు. శ్రీశైలం వెళ్తున్న చీఫ్ విప్ జీవి ఆంజనేయులు రాస్తారోకో చేస్తున్న ప్రజలతో మాట్లాడారు. వారి బాధను స్వయంగా విన్నారు. వెంటనే మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం సునీతతో ఆయన ఫోన్లో మాట్లాడారు. గొల్లపల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చెరువు వలన ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలు అత్యంత ముఖ్యమని, గొల్లపల్లి గ్రామంలో ఒక ప్రాణం పోవటం చాలా బాధాకరమని, ఇటువంటి ప్రమాదాలు జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని,రెండు రోజుల్లో చెరువును సందర్శించి ఉపయోగం లేకపోతే చెరువు తొలగించడం, లేదా చెరువు చుట్టూ రక్షణ వలయాలను ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గారి స్పందనతో జిల్లా కలెక్టర్ తక్షణ చర్యల హామీతో గ్రామ ప్రజలు రాస్తారోకోను విరమించారు. ప్రజల సమస్యకు తక్షణమే స్పందించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి మట్టి ఖర్చు నిమిత్తం జీవి ఆంజనేయులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.




# వీలైనంత త్వరగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయండి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 12)**
సర్ ప్రక్రియలో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత బిఎల్‌ఓలను ఆదేశించారు. ఆదివారం మార్కాపురం పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ, జవహర్ నగర్ కాలనీ, నాయుడు బజార్ బజార్, తర్లుపాడురోడ్ లోని రామిరెడ్డి బజార్ తదితర ప్రాంతాల్లో సర్ కార్యక్రమంలో జరుగు తున్న డిజిటలైజేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా బిఎల్వోలు తమ వద్ద ఉన్న క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉంచుకోవద్దన్నారు. కచ్చితంగా వస్తారు అనుకున్న వారికి ఫోన్ చేసి వివరాలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రక్రియను ఆదివారం సాయంత్రం కల్లా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# వేటపాలెంలో అధిక రేట్లకు మద్యం అమ్మకాలు

చేస్తున్నారు. ఆదివారం కొంతమంది మద్యం దుకాణం వద్దకు వెళ్లి దుకాణంలో పనిచేసే వారిని అధిక రేట్లు కు ఎందుకు అమ్ముతున్నారని అడగగా, తమ యజమాని ఇంతే అమ్మమన్నాడని వారు సమాధానమిచ్చారు. దీంతో అక్కడ ఉన్న కొంతమంది మద్యం ప్రియులు లబో దిబో మంటూ వాపోతున్నారు. రాత్రి వేళల్లో ఇంకా అధిక రేట్లు అమ్ముతున్నారంటూ వారు ఆరోపిస్తున్నారు. మద్యం దుకాణంలో బహిరంగంగా ఇంత దందా జరుగుతుంటే ఎక్సైజ్ శాఖ పోలీసులు నిద్ర పోతున్నారా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. కనీసం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేసిన సందర్భాలు లేవని వారు ఏకరువు పెడుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ పోలీసులు నిద్రమత్తు వీడి అధిక రేట్లకు అమ్మే దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు మద్యం ప్రియులు కోరుచున్నారు.




# ఒంగోలులో పర్యటించిన రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 12)**
రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు ఆదివారం ఒంగోలులో పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ, ఓటర్ల వివరాల డిజిటైజేషన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఆయన వెంట డిఆర్ఓ వెంకటరమణ, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఇతర అధికారులు ఉన్నారు.



# కూటమి పాలనలో ఎస్సీ కుటుంబాలకు ఉపాధి హామీ పనిదినాలు తగ్గాయా?

**ఎస్సీ కుటుంబాల ఉపాధిపై గణాంకాలు ఏం చెబుతున్నాయి?**

వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఎస్సీ కుటుంబాలకు కల్పించిన పనిదినాల సంఖ్య గతంతో పోలిస్తే తగ్గినట్లు అందుబాటులో ఉన్న వివరాలు సూచిస్తున్నాయి. గణాంకాల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కుటుంబాలకు 1,47,079 పనిదినాలు కల్పించగా, 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 95,478 పనిదినాలు మాత్రమే నమోదయ్యాయి. దీంతో గతంతో పోలిస్తే ఎస్సీ కుటుంబాలకు పనిదినాలు తగ్గినట్లు కనిపిస్తోందని స్థానిక శ్రామికులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల ఉపాధి పూర్తి చేసిన ఎస్సీ కుటుంబాల సంఖ్య కేవలం ఐదుకు పరిమితమవడం కూడా చర్చనీయాంశంగా మారింది. ఇది శ్రామికుల్లో ఆందోళనకు కారణమవుతోందని పలువురు పేర్కొంటున్నారు. పనిదినాలు తగ్గడానికి గల కారణాలపై స్థానికంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది శ్రామికుల అభిప్రాయం ప్రకారం, పనుల కేటాయింపు, స్థానిక స్థాయి అమలు విధానం లేదా ఇతర పరిపాలనా కారణాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడి ఉండవచ్చని చెబుతున్నారు. అయితే, ఈ అంశంపై సంబంధిత అధికారులు స్పందించి పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. మండలంలోని అర్హులైన శ్రామికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్‌గార్ యోజన పథకం ద్వారా పనులు కల్పించాలని కార్మికులు కోరుతున్నారు. ఈ అంశంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుడికి 10 వేలు ఆర్థికసహాయం

## వాక అందించి మానవత్వాన్ని చాటుకున్న జనసైనికులు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 12)



మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు మండలంలోని నాతనాంపల్లి గ్రామానికి చెందిన పెరికె వెంకటరత్నం దీర్ఘకాలిక వ్యాధి అయిన పక్షవాతంతో గత కొంత కాలం నుండి బాధపడుతూ మంచానికే పరిమితమైన ఇతని కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్న మండల జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి భూదాల కాశీ, జనసైనికులు తక్షణమే ఆ కుటుంబాన్ని సందర్శించడం జరిగింది. దీంతో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుడైన పెరికే వెంకటరత్నంకు రూ.10వేల నగదు,వాకర్‌ను అందజేసి జనసేనపార్టీ నాయకులు వారి సామాజిక మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి భూదాల కాశీ మాట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న వారిని తక్షణమే సందర్శించి ఆకుటుంబాన్ని అన్ని విధాల భరోసా కల్పించి ఆదుకోవడమే రాష్ట్ర జనసేనపార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ యొక్క ముఖ్యోద్దేశమన్నారు. అలాగే అనేక రకాల సమస్యలతో అనారోగ్యాలతో, ఆర్థిక ఇబ్బందులతో, ముఖ్యంగా పేదరికంతో సతమతమవుతున్న కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవడమే సామాజిక న్యాయమన్నారు. అందులో మొదటి స్థానంలో నిలిచి ఉండేదే జనసేనపార్టీ అన్నారు. అనంతరం పెరికే వారి కుటుంబ సభ్యులందరూ జిల్లా ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, మండల జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి భూదాల కాశీ, జనసైనికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి ఇలాంటి పార్టీ నాయకులే భవిష్యత్తులో ప్రజలకు అండ ఉండాలని హర్షాభివందనాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులతో పాటు గ్రామ ప్రజలు కుటుంబసభ్యులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైతే జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది. ధైర్యంగా ఉండాలని, కాశీనాథ్ అన్నతో పాటు జనసేన పార్టీ మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని" బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. అనుకోని సమయంలో తమకు అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన ఇమ్మడి కాశీనాథ్, బూదాల కాశీతో పాటు జనసేన నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫ్యాప్టో ర్యాలీ, ధర్నా విజయవంతం చేయండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)

ఫ్యాప్టో ఆధ్వర్యంలో 14వ తేదీన ఒంగోలులో తలపెట్టిన ఉపాధ్యాయ సంఘాల ర్యాలీ, ధర్నాను విజయవంతం చెయ్యాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి, ప్రకాశం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ హై సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 49 మండలాల్లోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరై ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ర్యాలీ దక్షిణ బైపాస్ పాత జిల్లా పరిషత్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ వరకు ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించబడును ఈ ధర్నాలో 12వ పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించాలని, 30% మధ్యంతర భృతి ప్రకటించాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌లో పునరుద్ధరించాలని, చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, జిల్లా పరిషత్ కార్యాలయంలోని పీఎఫ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ ర్యాలీ, ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

# మాజీ గవర్నర్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 12)

మూడు పదుల వసంతాలకు పైగా స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి బి యస్ నారాయణరెడ్డిని గుర్తించిన మనం ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ కడపగండ్ల చక్రవర్తి హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్రం చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభ వెంకట దీక్షితుల్ హాల్ నందు పదవ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. చిన్నారుల చేత కోలాటం యోగా భరతనాట్యం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ కేంద్ర మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవ చేసేటువంటి వారిని సత్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నామని ఇరువురు తెలిపారు. దేశంలో ఎన్జీవోలు కరోనా సమయంలో ప్రముఖ పాత్ర పోషించాయని కొనియాడారు. మనం పద్మ చక్ర సేవా విభూషణ్ జాతీయ అవార్డ్ 2026 కు త్రిపుర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గౌరవ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చేతులు మీదుగా అవార్డ్ అందుకోవడం జరిగింది. అనంతరం బియన్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, ఫౌండేషన్ జిహెచ్ఆర్ ఏసిసిపి సిఐటి హ్యూమన్ రైట్స్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వారు మాట్లాడుతూ గౌరవ పెద్దల చేతుల మీదుగా అవార్డ్ అందుకునే అవకాశం కల్పించిన మనం ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ కడపగండ్ల చక్రవర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

# సెమిస్టర్ ఫలితాల్లో శ్రీ హర్షిణి విద్యార్థుల సత్తా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)





వివిధ కోర్సుల్లో విశ్వవిద్యాలయ ప్రథమ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నిర్వహించిన ద్వితీయ సంవత్సరం నాలుగో సెమిస్టర్ పరీక్షల ఫలితాల్లో శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రథమ స్థానాల్లో నిలిచారు. వివిధ కోర్సుల్లో అత్యుత్తమ శ్రేణులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ ఫలితాల్లో శ్రీ హర్షిణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం ఆనందదాయకమని అన్నారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావంతో కూడిన బోధన, కళాశాలలో కల్పిస్తున్న నాణ్యమైన విద్యా సౌకర్యాల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే పట్టుదలతో మరింత ఉన్నత ఫలితాలు సాధించి కళాశాలకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్ విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్ దాది ఆంజనేయులు, జిఎమ్ ఆర్ల శివరాం, ప్రిన్సిపాల్ ఎమ్ నాగేంద్ర, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

కోర్సుల వారీగా ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులు బీఎస్సీ(కంప్యూటర్ సైన్స్) శేషం అమూల్య 9.31 శ్రేణి, ఎస్ లక్ష్మీ హర్షిత 9.25 శ్రేణి, చి స్పందన 9.03 శ్రేణి, బీసీఏ (జువాలజీ) జ్యోత్స్న 9.27 శ్రేణి, ఎస్ శ్రీలక్ష్మి 9.22 శ్రేణి, జె సమీర 9.20 శ్రేణి, బీసీఏ కె సుచన్య 9.13 శ్రేణి, బొడ్డు రామాంజనేయులు 9.10 శ్రేణి, చిడిపూడి శివ పార్వతి 8.93 శ్రేణి, బీఎస్సీ (ఆక్వా) ఎం శృతి 9.08 శ్రేణి, కె లావణ్య 8.99 శ్రేణి, ఎన్ నాగమణి 8.65 శ్రేణి లభించింది. విద్యార్థుల ఈ అద్భుత విజయంతో శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

# మార్కాపురం జిల్లా హెడ్మాస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 12)



కొత్తగా ఏర్పాటు అయిన మార్కాపురం జిల్లాలో హెడ్మాస్టర్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మార్కాపూర్ జిల్లా అధ్యక్షులుగా మార్కాపూర్ మండలం పెద్దయాచవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చీదా శ్రీనివాస మల్లిఖార్జునరావు, ప్రధాన కార్యదర్శిగా వై సుబ్బారెడ్డి, ట్రెజరర్‌గా ఎస్ నాగేశ్వరరావు, డివిజన్ సహాధ్యక్షులుగా కే ప్రవీణ్ కుమార్, స్టేట్ కౌన్సిలర్ గా ఎం బాలరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ప్రకాశం జిల్లా హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు వై వెంకట్రావు పరిశీలకులుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయుల పై యాప్‌ల భారం తొలగించాలని, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ప్రతి ఉన్నత పాఠశాలకు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ కార్యక్రమంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మార్కాపురం జిల్లా పరిధిలోని జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే ఏలూరి పర్యటన షెడ్యూల్

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జులై 12)



సోమవారం సాయంత్రం 4 గంటలకు మార్టూరు మండలం ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీలను శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు లబ్ధిదారులకు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయ సిబ్బంది ఓ ప్రకటనలో తెలియాజేసారు. చేక్కుల పంపిణీ అనంతరం ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిం చనున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై పార్టీ కార్యక్రమాలపై చర్చించనున్నట్లు క్యాంపు సిబ్బంది తెలిపారు.

# నేడు కొండపికి మంత్రి సవిత రాక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)



ఒక రోజు పర్యటన నిమిత్తం సోమవారం జిల్లాలో కొండేపి నియోజక వర్గానికి రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత రానున్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. గుంటూరులోని తాడేపల్లి నుంచి మంత్రి సవిత రోడ్డు మార్గంలో ఉదయం 9 గంటలకు కొండేపి చేరుకోనున్నారు. ముందుగా సింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామిని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో కలిసి దర్శించుకుంటారు. అనంతరం సింగరాయకొండలో రూ.60 లక్షలతో నిర్మించిన ఎస్టీ కాలనీ అప్రోచ్ రోడ్డును ప్రారంభోత్సవంతో సహా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అక్కడి నుంచి సింగరాయకొండలో మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదిత స్థలాలను పరిశీలించనున్నారు. నియోజక వర్గంలో ఉన్న ఎంజేపీ గురుకులాలను మంత్రి సవిత సందర్శించనున్నారు. అనంతరం ఆమె గుంటూరుకు తిరుగు పయనం కానున్నట్లు ఆ ప్రకటనలో మంత్రి కార్యాలయం తెలిపింది.

# ఉత్కంఠ భరితంగా ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)

ఒంగోలు లార్డ్ కృష్ణా బ్యాడ్మింటన్ అకాడమీ లో ఆదివారం జరిగిన 53 వ ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2026 జిల్లా స్థాయి అండర్ 11, 13, 15, 17, 19 బాల బాలికల జిల్లా స్థాయి సెలక్షన్ టోర్నమెంట్ ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగిసాయి. లార్డ్ కృష్ణా బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా ఆదివారం జరిగిన పోటీలలో మొత్తం 12 విభాగాలలో 160 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ మ్యాచ్‌లలో అండర్ 11, 13, 15 బాల బాలికల సెమిఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌లలో చిన్నారలు చిచ్చర పిడుగుల్లా పోటీలు పడి ఆడటం విశేషం. చిన్నారులు బ్యాడ్మింటన్ విన్యాసాలతో వీక్షకులను అబ్బుర పరిచారు. ఆదివారం జరిగిన సెమీ ఫైనల్స్, అండర్ 17, 18 మెన్స్, ఉమెన్స్ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. బాలుర సింగల్స్ అండర్ 11 విభాగంలో ఏ క్రిష్ విజేతగా, ఆర్యనందన్ రన్నర్ గా నిలిచారు. అలాగే అండర్ 13 బాలికల సింగిల్స్ లో విభాగంలో హర్షిణి విజేతగా, శ్రీనిధి రన్నర్‌గా నిలిచారు. అండర్ 13 బాలుర సింగిల్స్‌లో ఆహిల్ విజేతగా, పి ప్రణీత్ రన్నర్ గా నిలిచారు. అండర్ 19 పురుష విభాగం సింగిల్స్‌లో ఎన్ శ్రేయస్ విజేతగా, షణ్ముఖ్ రన్నర్‌గా నిలిచారు. అలాగే డబుల్స్‌లో కె ఖైలాష్, యెష్మిత్ విజేతలుగా, అఖిల్, విహాన్ రన్నర్స్‌గా నిలిచారని లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళి కృష్ణ, ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి విజయకృష్ణ తెలిపారు. విజేతలు త్వరలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలియజేశారు. పోటీలలో గెలుపొందిన విన్నర్స్, రన్నర్స్ లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళికృష్ణ విన్నర్ షీల్డ్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మన్నం రఘు బాబు, శ్రీనివాస్, రమేష్, నితిన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం.

డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానంతో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహణ ప్రకాశం జిల్లాలో తొలిసారిగా వి ప్లే సాఫ్ట్ వేర్ సహాయంతో బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించినట్టుగా లార్డ్ కృష్ణ బ్యాడ్మింట అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీకృష్ణ తెలియజేశారు. ఇందులో ముఖ్యంగా క్రీడాకారుల వ్యక్తి గత వివరాలు, స్కోర్ బోర్డు నిర్వహణ, సర్టిఫికెట్ ఏర్పాటు, పోటీల సమగ్ర వివరాలు, భారీ టోర్నమెంట్ నిర్వహణ కోసం పరిజ్ఞానం, విజేతల వివరాలు, ప్రత్యక్ష పాయింట్స్, స్కోర్ ట్రాక్, నాకౌట్, డ్రా ఫలితాలు వెంటనే తెలుసు కోవచ్చని మురళి కృష్ణ తెలిపారు.

## క్లబ్ డ్రైవర్ వసంతరావుకి పూర్తి వైద్య ఖర్చులు ప్రభుత్వ బాధ్యత తీసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)

ఒంగోలు మున్సిపాలిటీ క్లబ్ డ్రైవర్ పద్మ టవర్స్ జరిగిన కారు యాక్సిడెంట్స్ గురైన క్లబ్ డ్రైవర్ వసంతరావుకి, పూర్తి వైద్య ఖర్చులు ప్రభుత్వ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ ఒంగోలు నగర కమిటీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి నరసింహం టి.విజయమ్మ, అధ్యక్షులు టి మహేష్ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఓల్డ్ బైపాస్ పద్మావతి టవర్స్ ఈరోజు ఉదయం ఏడు గంటల సమయంలో ఒంగోలు మున్సిపాలిటీ క్లబ్ డ్రైవర్ వసంతరావు విధులు నిర్వహించే ప్రక్రియలో రెండో డివిజన్ 31వ వార్డుకు పీర్లమాన్ దగ్గరకు వాహనాన్ని తీసుకొని వెళ్లే ప్రక్రియలు వెనుక నుంచి వస్తున్న కారు యాక్సిడెంట్ జరిగింది. ఈ క్రమంలో సైకిల్ మీద వెళ్తున్న ఏఆర్ కానిస్టేబులు మరియుదాసు అక్కడికక్కడే చనిపోయారు. బైక్ మీద వెళుతున్న మున్సిపాలిటీ కార్మికురాలు కొప్పెలు రవణమ్మ భర్త రామ్మోహన్‌రావు బైక్ మీద చర్చికి వెళ్లే క్రమంలో గుద్దుటంతో క్లబ్ బండి, మోటర్ సైకిల్ బాగా దెబ్బలు ఇద్దరూ గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం అందించాలని ప్రమాదం గురి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని, ఏఆర్ కానిస్టేబుల్ మరియదాసుకు ప్రభుత్వం వైపు నుంచి నష్టపరిహారం, వారి కుటుంబం సభ్యులకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని, మున్సిపాలిటీ క్లబ్ డ్రైవర్ వసంతరావుకు, బైక్ మీద ఉన్న మున్సిపాలిటీ కార్మికురాలు భర్త రామ్మోహన్‌రావుకి మెరుగైన వైద్యం పూర్తిగా ప్రభుత్వ బాధ్యత తీసుకోవాలని, వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు.

## వర్ణమాల నేర్చేశాం.... శ్లోకాలెన్నో చెప్పేశాం

ఫలిస్తున్న శ్రీగిరి నిర్వాహకుల కృషి

బాల విహార్ జ్ఞాన విహార్‌గా పరిణమించిన వైనం

విద్యార్థులలో ఉత్సాహం నింపిన

చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)

చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద ఆగమనంతో శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులు క్రొత్త కళను సంతరించుకున్నాయి. ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవన్‌లో చిన్మయ మిషన్ తోడ్పాటుతో ఏర్పాటైన శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో స్వామి సత్యాత్మానంద పాల్గొని విద్యార్థులలో జ్ఞాన తృష్ణను వర్ధిల చేశారు. విద్యార్థుల నాడి గ్రహించిన స్వామి సత్యాత్మానంద వారిలో ఉత్సాహం నింపే విధంగా వర్ణమాలను తప్పులు లేకుండా పలికించడంతో పాటు ప్రార్ధనా శ్లోకాలను భగవద్గీత శ్లోకాలను నేర్పించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో వాటిని నేర్చుకోవడంతోపాటు కంఠస్థం చేశారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలతో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిచయం చేయడం వారిలో వ్యక్తిత్వ వికాసం పరిఢవిల్లేలా చేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కృషిలో తమకు చక్కటి తోడ్పాటును అంద చేస్తున్న చిన్మయ మిషన్ నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మెగా ఉద్యోగ మేళా ఘన విజయం

### 438 మంది మైనారిటీ యువతకు ఉద్యోగాలు



(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 12)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో విజయవాడలోని షా జహూర్ ముసాఫిర్ ఖానాలో రాష్ట్రస్థాయి మెగా ఉద్యోగ మేళా 2026 ఘనంగా నిర్వహించారు. మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షరీఫ్, షేక్ కార్పొరేషన్ చైర్మన్ విఎస్ ముఖ్తియార్, మాజీ ఐజీ, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, బీహెచ్ఎఫ్ చైర్మన్ మొహిద్దీన్, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్యనిర్వాహక సంచాలకులు, మైనారిటీ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు మైనారిటీ యువతకు కార్పొరేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ నాయకత్వంలో రాష్ట్రస్థాయిలో ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగ మేళా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ ఉద్యోగ మేళాలో దేశంలోని ప్రముఖ పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు సహా మొత్తం 78 సంస్థలు పాల్గొని అభ్యర్థులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారు 1,275 మంది. ప్రత్యక్షంగా నమోదు చేసుకున్న వారు 710 మంది, మొత్తం నమోదైన అభ్యర్థులు 1,985 మంది. ఇంటర్వ్యూలకు హాజరైన వారు 1,546 మంది కాగా ఉద్యోగాలకు 438 మంది ఎంపికయ్యారు. తదుపరి ఎంపిక దశకు 173 మంది అర్హత సాధించారు. ఒకే రోజు 438 మంది మైనారిటీ యువత ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు, మైనారిటీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షరీఫ్, చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్, కార్పొరేషన్ డైరెక్టర్లు, బీహెచ్ఎఫ్ చైర్మన్ మొహిద్దీన్, కమిటీ సభ్యులు, మైనారిటీ నాయకులు నియామక పత్రాలను అందజేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

## మైదుకూరు విద్యుత్ వినియోగదారులకు నేటి నుంచే 100% డిజిటల్ పేమెంట్స్ మాత్రమే మైదుకూరు సబ్ డివిజన్ అధికారి శ్రీకాంత్

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 12)

మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు కీలక గమనింపు. విద్యుత్ ఛార్జీల వసూళ్లలో పారదర్శకత, ప్రజల సౌకర్యార్థం దక్షిణ ప్రాంత విద్యుత్ సంస్థ సరికొత్త నిర్ణయం తీసుకుంది. నగదు రహిత లావాదేవీలను వంద శాతం అమలు చేయాలన్న చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నుండి విద్యుత్ బిల్లులను కేవలం డిజిటల్ రూపంలో మాత్రమే స్వీకరించనున్నారు.

అంతా ప్రజల సౌకర్యం కోసమే...ఈ నూతన విధానం వల్ల వినియోగదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మైదుకూరు సబ్ డివిజన్ అధికారి శ్రీకాంత్ గారు తెలిపారు. ఇక పై విద్యుత్ కౌంటర్ల వద్ద గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేదు. కొందరు సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తుల చేతివాటం, నగదు దుర్వినియోగం లాంటి సమస్యలకు ఈ డిజిటల్ విధానంతో శాశ్వతంగా అడ్డుకట్ట పడనుంది. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు, బిసి కాలనీలు, ఎస్సి, ఎస్టి కాలనీల నివాసితులు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ దారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 100% డిజిటల్ విధానంలోనే బిల్లులు చెల్లించాలన్నారు.

అధికారుల సూచన...డిజిటల్ చెల్లింపులపై ఎలాంటి సందేహాలు ఉన్నా వినియోగదారులు తమకు దగ్గరలోని విద్యుత్ శాఖ ఫీల్డ్ అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది లేదా రెవెన్యూ సిబ్బందిని సంప్రదించి అవగాహన పెంచుకోవచ్చు. బిల్లుల పేరుతో వచ్చే అనధికారిక, మోసపూరిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.


## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ని పరామర్శించిన పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి

(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, జులై 12)

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాతృమూర్తి స్వర్గీయ పుట్టా పోలమ్మ మృతి పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆదివారం ప్రొద్దుటూరులోని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన దివంగత పుట్టా పోలమ్మ చిత్రపటానికి బీటెక్ రవి పూలమాలలు వేసి, చేతులు జోడించి ఘన నివాళులర్పించారు.

అండగా ఉంటాం.. అధైర్యపడకండి
పుట్టా కుటుంబానికి బీటెక్ రవి ఓదార్పు

అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వారి కుమారుడు పుట్టా మహేష్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులను బీటెక్ రవి ప్రత్యేకంగా పరామర్శించారు. మాతృ వియోగం అనేది ఎవరూ భరించలేని తీరని లోటని, పుట్టా కుటుంబానికి ఈ కష్టసమయంలో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన ఓదార్చారు. పోలమ్మ క్రమశిక్షణతో కూడిన పద్ధతులతో కుటుంబానికి ఆదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ శోకసమయంలో పుట్టా కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీటెక్ రవి వెంట పులివెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు, పారిశ్రామికవేత్తలు, భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# క్రాంతి మాదిగ కేసులో కూడా సీఐ నాగరాజు, టాస్క్ ఫోర్స్ పోలీసులను అరెస్టు చేయాలి

## విజయవాడ క్రాంతి మాదిగ కేసు పై జ్యూడిషియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించాలి దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 12)**

క్రాంతి మాదిగ కేసులో కూడా సిఐ నాగరాజు, టాస్క్ ఫోర్స్ పోలీసులను కూడా అరెస్టు చేయాలని విజయవాడ క్రాంతి కుమార్ కేసు పై జ్యూడిషియల్ విచారణ జరిపించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు విషయమై వచ్చిన నీలం నాగేంద్రరావు పోలీస్ స్టేషన్ ముందుగల అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రం మాట్లాడుతూ విజయవాడ కృష్ణలంకలో పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు వేధింపులు అవమానాలు చిత్రహింసలు తట్టుకోలేక బలవన్మరణం చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు కుమారుడు పేరుపోగు క్రాంతి కుమార్ కేసును అనుమానాస్పద మరణం నుండి బలవన్మరణం మరియు ఎస్సీ ఎస్టీ యాక్ట్ లుగా విజయవాడ ఉత్తర ఏసిపి సత్యానంద్ మార్చారన్నారు. విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 87/26 నెంబర్‌తో మే 22వ తేదీన క్రాంతి కుమార్ బలవన్మరణం సెక్షన్ 194 గా కేసు నమోదైనది అన్నారు. దళితుల పోరాట ఫలితంగా ఈ కేసును ఎస్సీ, ఎస్టీ యాక్ట్ 3(2)(వి) గా మార్చారన్నారు. పేరుపోగు క్రాంతికుమార్ తాను మాదిగ కులానికి చెందిన వాడనని తనతో బూట్ పాలిష్ చేయిస్తున్నారని బూట్ పాలిష్ రాదు అని చెబుతుంటే చెప్పులు కుట్టుకొని బతికే మాదిగోడివి బూత్ పాలిష్ రాదు అంటే మేము నమ్మాలంట్రా అంటూ కృష్ణలంక సీఐ నాగరాజు అవమానించాడన్నారు. అలాగే తనను గొడ్డును బాదినట్టు దారుణంగా కొట్టేవారని బాత్రూంలు కడిగించేవారని మనోవేదన చెందాడు తాము గంజాయి స్మగ్లర్ దగ్గర పట్టుకున్న గంజాయిని బయటి వాళ్లకు అమ్మి పెట్టాలని గంజాయి అమ్మకపోయినా అమ్మాయిలతో వ్యభిచారం చేయించే డబ్బులు తెచ్చి ఇవ్వాలని బెదిరించాడన్నారు. తాను కృష్ణలంక సీఐ చెప్పిన పనులు చేయకపోవడంతో తప్పుడు కేసులు పెడతానని సీఐ నాగరాజు వేధింపులపై క్రాంతి కుమార్ తల్లి మరియమ్మకు చెప్పి బాధపడ్డాడు ఈ విషయం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తండ్రి అయిన పేరుపోగు వెంకటేశ్వరరావు కి చెబితే పోలీసులు ఇంకా కక్ష పెంచుకొని తనను చంపేస్తారేమోనని క్రాంతి కుమార్ భయపడి తండ్రికి కూడా చెప్పవద్దని తల్లి మరియమ్మ దగ్గర మాట తీసుకున్నాడు అన్నారు. క్రాంతి కుమార్ మీద సస్పెక్ట్ షీట్ ఉండటంతో కృష్ణలంక పోలీసులు వారానికి ఒకసారి ఇంటికి వస్తూ పోతు మే 21వ తేదీన కూడా వచ్చి భయపెట్టారు. అంతట క్రాంతి మాదిగ ఇంట్లోకి వెళ్లి గులికల మందు తాగి తన చావుకి సిఐ



నాగరాజు ఖాకీ చిత్రహింసలు వేధింపులు అవమానాలు కారణంగా చనిపోతున్నానంటూ సెల్ఫీ వీడియో తీసుకొని బలవన్మరణం చెందాడు ఈ విషయం తెలియక క్రాంతి కుమార్ శవాన్ని పోస్టుర్టం చేయించి ఖననం చేశారు. క్రాంతి కుమార్ జ్ఞాపకార్థ కూడిక తర్వాత సెల్ఫోన్లో సిఐ నాగరాజు అరాచకం బయటపడటంతో తండ్రి పేరు పోగు వెంకటేశ్వరరావు విజయవాడ కమిషనర్ కు క్రాంతి కుమార్ మాదిగ బలవన్మరణం సెల్ఫీ వీడియో మరియు కృష్ణలంక సీఐ తదితర పోలీస్ అధికారులపై ఫిర్యాదు చేశారు. దళితుల పోరాట ఫలితంగా అలాగే ప్రతిపక్ష నేత వైసీపీ అధ్యక్షుడు జగన్ క్రాంతి మాదిగ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో కూటమి ప్రభుత్వం కంగు తిన్నది. అలాగే దళితులు నిరంతరం సమావేశాలు ఆందోళనలు చేస్తూ కూటమి ప్రభుత్వానికి కునుకు లేకుండా చేశారన్నారు. శవం కనిపించని రౌడీ షీటర్ గాదె సాయి కృష్ణ కేసులో రాజమండ్రి జైలులో ఉన్న కృష్ణలంక సీఐ నాగరాజును క్రాంతి కుమార్ బలవన్మరణం మరియు ఎస్సీ ఎస్టీ కేసులో కూడా అరెస్టు చేసి విచారించాలని పెద్ద మాదిగను అని చెప్పుకుంటున్న చంద్రబాబు క్రాంతి కుమార్ కేసులో కూడా సిట్ వేసి విచారణ జరిపిం చాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. క్రాంతి కుమార్ కేసులో ఇంతవరకు సిట్ వెయ్యలేదన్నారు. క్రాంతి కుమార్ కేసులో చంద్రబాబు కుల వివక్ష చూపిస్తున్నందున కాపు సాయి కృష్ణ కేసులో చూపిస్తున్న ప్రభుత్వ ప్రేమ క్రాంతికుమార్ మాదిగ కేసులో కూటమి ప్రభుత్వం చూపించినందున క్రాంతికుమార్ మాదిగ కేసులో హైకోర్టు జడ్జి చే జ్యూడిషియల్ విచారణ జరిపించాలని నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు దారా అంజయ్య, కాకుమాను రవి, పత్రా బంగారం, మేడికొండ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## గాండ్ల, తెలికుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)**

ఆదివారం పొదిలి పట్టణంలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నందు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, సదరు కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని, సబ్సిడీపై నూనె గానుకలు ఏర్పాటు చేయాలని, నూనె గానుగలకు మూడు వందల యూనిట్ల వరకు ప్రభుత్వం రాయితీ కల్పించాలని, జిల్లా కేంద్రాలలో కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశం నందు కమిటీ సభ్యులు మాడిశెట్టి అనంతలక్ష్మి (హారిక), బూదాటి నిమేశ్వరరావు, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు దుడ్డు శంకర్రావు, ముత్యాలపాటి రామారావు, ఆళ్లచెరువు విక్రమార్కుడు, చాకిరాల చంద్ర కుమారి, దుడ్డు వెంకట హరిప్రసాద్, రవి కోటేశ్వరి, చిన్న సుబ్బారావు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 12)**

ఈ నెల 13వ తేదీ సోమవారం 132 కేవీ మన్నేటికోట సబ్ స్టేషన్‌లో మరమ్మతు నిమిత్తం మన్నేటికోట, మన్నేటికోట కొత్తూరు, మన్నేటికోట పాత ఊరు దాని పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిలిపివేయబడుతుందన్నారు. కావున వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోరారు.

## పొదిలిలో ఓటర్ల జాబితా సవరణల పరిశీలన బూత్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీఓ





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)**

పొదిలి పట్టణంలో సాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మార్కాపురం ఆర్డీవో, జిల్లా ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వెంకట శివరామిరెడ్డి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణ పరిధిలోని 223, 233, 236, 238 బూత్‌లను ఆయన ఆకస్మికంగా సందర్శించి, ఓటర్ల నమోదు, సవరణల తీరును అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా బూత్ స్థాయి అధికారుల వద్ద ఉన్న రికార్డులను ఈఆర్ఓ నిశితంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా మరణించిన ఓటర్ల తొలగింపునకు సంబంధించిన పంచనామా పత్రాలను, పెండింగ్‌లో ఉన్న వివిధ దరఖాస్తులను, ఇంకా సేకరించాల్సిన ఫారాలను ఆయన పరిశీలించారు. ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా బీఎల్ఓలకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమం తహసీల్దార్ ఎం వెంకటకృష్ణారెడ్డి సమక్షంలో జరిగింది. ఈ పరిశీలన కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ బీఎల్ఏ1 బెల్లంకొండ విజయలక్ష్మి, జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాషా, వివిధ పార్టీలకు చెందిన బీఎల్ఏ 2 ప్రతినిధులు ఈ తనిఖీల్లో పాల్గొని ఓటర్ల జాబితా ప్రక్రియ పై ఈఆర్ఓతో చర్చించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 12)**

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ వారి కార్యాలయం నందు ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 47 అర్జీలు వచ్చాయి వినుకొండ పట్టణంతో పాటు గ్రామాల్లో పింఛన్లు, సైడ్ డ్రైన్స్, సిసి రోడ్స్, భూసమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందిందన్నారు.





## గంగవరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, జులై 12)**

మండలంలోని గంగవరం గ్రామంలో ఉన్న మంచాల వెంకటరామయ్య రంగమ్మ కళ్యాణ మండపంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే ఉచిత వైద్య శిబిరంన్ని ఆదివారం ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హార్దిక చేయుట కీర్తిశేషులు ప్రధానోపాధ్యాయులు కరి సత్యనారాయణ మాస్టర్ జ్ఞాపకార్థం వారి కుమారులు గోపికృష్ణ, అజయ్ కుమార్, కుమార్తె డాక్టర్ జీవనజ్యోతి అల్లుడు రామారావు సహయ, సహకారాలు అందించారు. శిబిరంలో మధుమేహ వైద్యం నిపుణులు డాక్టర్ మంచాల రమేష్, డాక్టర్ ఏ సాంబయ్య, డాక్టర్ తంగా లక్ష్మీ ప్రసన్నలు వైద్య సేవలు అందించగా 275 మందికి ఉచిత వైద్య బిపి, షుగర్ పరీక్షల నిర్వహించి రెండు నెలలకు సరిపడా మందులను రోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో తలపనేని రామారావు, కందిమల్ల రామకోటేశ్వరరావు, తన్నీరు గోవిందరాజులు, నాగాండ్ల వెంకటరావు, వల్లేటి సుబ్బాయమ్మ, తంఘ సుబ్బారావు, గోవిందరెడ్డి, గంగవరం హైస్కూల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కడప జిల్లాకు రాష్ట్రస్థాయిలో సరికొత్త రికార్డు

**జాతీయ లోక్ అదాలత్‌లో ద్వితీయ స్థానం**
**ఒకే రోజు 1.05 లక్షలకు పైగా కేసులు పరిష్కారం**
**రూ.17.05 కోట్లకు పైగా నగదు కక్షిదారులకు పంపిణీ**
**కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని, సెక్రటరీ బాబా ఫక్రుద్దీన్**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 12)** న్యాయ సేవల్లో వైయస్సార్ కడప జిల్లా సరికొత్త చరిత్ర సృష్టించింది. గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (న్యూఢిల్లీ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ (అమరావతి) వారి ఆదేశాల మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైంది. కేసుల పరిష్కారంలో కడప జిల్లా ఏపీ రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.

**రికార్డు స్థాయిలో కేసుల పరిష్కారం రూ.17.05 కోట్ల రికవరీ**

జిల్లా వ్యాప్తంగా రాజీ మార్గమే రాజమార్గంగా సాగిన ఈ లోక్ అదాలత్ కోసం మొత్తం 29 ప్రత్యేక బెంచీలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా రికార్డు స్థాయిలో మొత్తం 1,05,798 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో క్రిమినల్ కేసులు 1,05,539, సివిల్ కేసులు 219, ప్రీ లిటిగేషన్ కేసులు 40. ఈ కేసుల రాజీ ద్వారా మొత్తం రూ.17 కోట్ల 05 లక్షల 65 వేల 860 రూపాయలు మొత్తాన్ని కక్షిదారులకు చెల్లించడం జరిగింది. సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఎన్నో కుటుంబాల్లో ఈ రాజీ మార్గం సరికొత్త వెలుగులు నింపింది.

**డివిజన్ల వారీగా పరిష్కారమైన కేసుల వివరాలు...**

జిల్లాలోని అన్ని కోర్టు పరిధుల్లోనూ అధికారులు విస్తృతంగా శ్రమించి కేసులను పరిష్కరించారు. వివరాలు ఇలా ఉన్నాయి ప్రొద్దుటూరు, మైదుకూరు 14,139 కేసులు, జమ్మలమడుగు 13,723, లక్కిరెడ్డిపల్లి 11,139, కడప నగర పరిధి 10,037, రాయచోటి 9,648, పులివెందుల 9,062, బద్వేల్ 8,177, రాజంపేట 6,372, రైల్వేకోడూరు 6,130, కమలాపురం 6,085, నందలూరు 6,045, సిద్ధవటం 5,241 కేసులు పరిష్కరించబడ్డాయి.

**అందరి సహకారంతోనే ఈ ఘనత న్యాయమూర్తులు**

జాతీయ లోక్ అదాలత్‌ను ఇంతటి ఘన విజయవంతం చేసి, జిల్లాను రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలబెట్టడానికి అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని, అలాగే సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మెగా లోక్ అదాలత్‌లో భాగస్వాములై తోడ్పాటునందించిన న్యాయవాదులు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్యాంకులు, చిట్ ఫండ్ ప్రతినిధులు, లేబర్, మున్సిపల్, బిఎస్ఎన్ఎల్, ఏపీ ఎస్పీడీసీఎల్ (విద్యుత్‌శాఖ), రవాణా, ఎక్సైజ్, రైల్వే, అగ్రికల్చరల్ శాఖల అధికారులు, అడ్వకేట్ క్లర్కులు, సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన పత్రికా విలేఖరులు, ఆల్ ఇండియా రేడియో (కడప) వారికి న్యాయమూర్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

# కోతముక్క, పేకాట పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)** టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ కమలాకర్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ చెంచయ్య, సిబ్బంది ఆదివారం దాడి చేశారు. కోత ముక్క, పేకాట నిర్వహణపై ఒంగోలు టాస్ఫోర్స్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో వెంగముక్కల పాలెం గ్రామంలో నిర్వహించిన దాడిలో అక్రమంగా కోతముక్క, పేకాట నిర్వహిస్తున్న ఏడుగురుని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 7 సెల్ ఫోన్లు, రూ.1460 నగదును స్వాధీనం చేసుకున్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఎవరైనా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. వారిని తదుపరి చర్యల నిమిత్తం ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగింది.

# పద్మ టవర్స్ వద్ద కారు బీభత్సం

**ఏఆర్ కానిస్టేబుల్ మరియదాస్ మృతి**
**ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి**
**ఘటన పై వివరాలు అడిగి తెలుసుకున్న ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**












**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)** ఒంగోలు బైపాస్ పద్మ టవర్స్ వద్ద కారు బీభత్సం సృష్టించింది. ఒంగోలు మంగమూరు రోడ్డు నుంచి టాటా నెక్సన్ కార్ పద్మ టవర్స్ వద్ద మున్సిపాలిటీ వాహనాన్ని ఢీకొట్టడంతో మున్సిపాలిటీ వ్యాన్ డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా, ద్విచక్ర వాహనంపై వెళుతున్న మరో వ్యక్తిని ఢీకొనటంతో అతను కూడా స్వల్ప అయ్యాయి. సైకిల్ పై డ్యూటీ కి వెళ్తున్న ఏఆర్ కానిస్టేబుల్ మరియదాస్ ను కారు బలంగా ఢీకొట్టింది. మరియదాస్ సంఘటన స్థలంలోనే మరణించడం జరిగింది. సంఘటన స్థలాని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు పోలీస్ యంత్రాంగం ఏఆర్ డిపార్ట్మెంట్ వారు సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఈ ప్రమాదం జరగటం చాలా బాధాకరమని డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు అన్నారు. మంగమూరు రోడ్డు వైపు నుంచి తాలూకా పోలీస్ స్టేషన్ వైపు వెళుతున్న కారు ఉదయం ఆరున్నర గంటల సమయంలో వేగంగా వస్తూ మున్సిపాలిటీ ట్రాక్టర్ను ఢీ కొట్టిందని అందులో ఉన్నటువంటి వ్యక్తులకు గాయాలయ్యాయని అన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ డ్యూటీకి వెళ్తున్న సందర్భంలో అతన్ని కూడా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతదేహాన్ని జిజిహెచ్ మార్చురీకి తరలించడం జరిగిందని ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు అనేక పర్యాయాలు పోలీసు యంత్రాంగం వాహనదారులకు అనేక సూచనలు ఇస్తూ ఉందని అయినా ప్రమాదం జరగటం దురదృష్టకరమని అన్నారు. తాలూకా పోలీసులు జరిగిన సంఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తారని తెలిపారు. యాక్సిడెంట్ జరిగిన సమయంలో ఈ కారును మహిళలు డ్రైవింగ్ చేసినట్టు తెలుస్తుంది.


# శ్రీవారి చక్రస్నానంతో ఘనంగా ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు


## వైభవంగా పుష్పయాగం





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జులై 12)** బద్వేల్ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీవారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీవారి చక్రస్నానం, పుష్పయాగంతో ఘనంగా ముగిశాయని ఆలయ ధర్మకర్త వల్లంకొండు వెంకటరమణ, సెక్రెటరీ అంకయ్య తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు నీడన, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు సుదర్శన సోమశేఖర్ స్వామి అర్చక బృందంచే శాస్త్రోక్తంగా శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి చక్రస్నానం నిర్వహించారు. అలాగే సాయంత్రం వేద మంత్రోచ్చారణతో శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి పుష్పయాగ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, మహా మంగళహారతి నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు వివిధ రకాల ప్రత్యేక హోదా అంగరంగ వైభవంగా స్వామివారికి పుష్పయాగం కార్యక్రమాన్ని కనుల పండగ విరవించారు, పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి పుష్పాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. స్వామి వారిని





దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాతన బోయిన వెంకటసుబ్బయ్య, మాదాపూర్ వెంకటరమణ, చీదెళ్ల రమణయ్య, గంగిరెడ్డి, మాలే పెంచల్‌రెడ్డి, పుల్లారెడ్డి, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ పబ్బతి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు కేవి సుబ్బారావు, సెక్రెటరీ సివి నాగేశ్వరరావు, జొన్నల గడ్డ సుధాకర్, తుమ్మలపెంట సురేష్ బాబు, బండారు సురేష్ బాబు, సత్తారు జగదీష్, పలువురు ప్రముఖులు, దాతలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా)**



**(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 12)** రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా కంభం పట్టణంలోని 54వ పోలింగ్ బూత్‌లో బీఎల్ఓ కరిముల్లాతో కలిసి ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ వార్డ్ సభ్యుడు, బీఎల్ఏ అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్తర్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు కేవలం మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్నవారు తమ పేర్లు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాను సక్రమంగా ఉంచుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. అలాగే ఓటరు జాబితాలో పేర్ల చేర్పు, మార్పు, తొలగింపు వంటి ప్రక్రియలు పూర్తి చేసుకోవడానికి ఇదొక మంచి అవకాశమని, ప్రజలు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com